ప్రజాశక్తి
గురువారం 2 మార్చి 2023
5
శ్రీ సత్యసాయి





వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం..

కలెక్టర్ పి.బసంత్ కుమార్


ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని రాష్ట్ర చీఫ్ ఎలాక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు కలెక్టర్ పి.బసంత్ కుమార్ వివరించారు. బుధవారం విజయవాడ నుంచి ఉపాధ్యాయులు, పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సందర్భంగా ఎంకె.మీనా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ మండలి ఎన్నికలకు సంబంధించ ఇప్పటికే ఓటర్ స్లిప్పుల పంపిణీ మొదలు పెట్టామన్నారు. ఈనెల 8వ తేదీ నాటికి ఓటర్స్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పూర్తి చేశామన్నారు. 10వ తేదీన రెండో దశ శిక్షణను ఇస్తామని తెలియజేశారు. 7వ తేదీన మైక్రోఅబ్జర్వర్లకు శిక్షణ ఇస్తామన్నారు. 86 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానాన్ని ఈనెలాఖరులోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాహుల్ దేవ్‌సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఆ ప్రాంతాల్లో పకడ్బందీగా బందోబస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఆర్డీవోలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఆనంద్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించాలి : డిఆర్ఒ

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డిఆర్ఒ కొండయ్య ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్లోని డిఆర్ఒ ఛాంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలు విజయవంతంగా జరిగేందుకు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్‌పై 1,2,3 అనే అంకెలు మాత్రమే వేయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్‌పై 1 అనే నెంబర్ వేసినా తర్వాతనే 2,3,4 అంకెలు వేయాలని సూచించారు. అభ్యర్థి పేరుకు ఎదురుగా బాక్స్‌లో మాత్రమే నెంబర్ వేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఇఎస్.వెంకటేశు, సిపిఐ నాయకులు వేమయ్య, బయన్న, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.





సామాన్య జనంపై..

గ్యాస్ బండ..!

◆ గృహ సిలిండర్‌పై రూ.50 పెంపు
◆ కమర్షియల్ రూ.350...
◆ ఉమ్మడి జిల్లా ప్రజలపై రూ.2.50 కోట్ల భారం
◆ పెరిగిన ధరలపై ప్రజల ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వం సామాన్యుడిపై మరో గుదిబండ మోపింది. వంట గృహ వినియోగానికి వాడే సిలిండర్‌పై ఏకంగా రూ.50 పెంచింది. ఇక కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 పెంచేసింది. పెరిగిన ధరలతో సామాన్యుడి గుండె దబేల్ మంటోంది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలు, కరోనా కష్టాలతో సతమతం అవుతున్న జనంపై గ్యాస్ బండను వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యులపై భారాలు వేస్తూ, కార్పొరేట్లకు కొమ్ము కాస్తోంది అంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఆరు మాసాలుగా గ్యాస్ ధరలో పెరుగుదల లేదని అంతా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో మరోమారు గ్యాస్ భారాన్ని పెరిగింది. ఈసారి ఏకంగా సిలిండర్‌పై గృహ వినియోగానికి రూ.50 పెరిగితే వాణిజ్యానికి సిలిండర్‌పై ఏకంగా రూ.350 పెంచేశారు. సామాన్యుల ఆదాయాలు తగ్గి ఇప్పటికే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గ్యాస్ భారాన్ని మోపడం పట్ల సర్వత్రా ఆందోళనలు, ఆగ్రహం వ్యక్తమవుతోంది. అనంతపురంలో బుధవారం నుంచి సిలిండర్ ధర రూ.1220కు చేరుకుంది. కరోనా సంక్షోభం నుంచి ఇంకా కోలుకోక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న క్రమంలో గ్యాస్ ధరలను పెంచడంపై పేదలు గగ్గోలు పెడుతున్నారు. కేంద్రం తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలతో సామాన్యుడి జీవనంపై భారం పడుతోంది. నిత్యం పెరుగుతున్న ఈ ధరలతో రోజు కూలీలు, చిరుద్యోగుల పరిస్థితి దయనీయంగా మారుతోంది.

గృహ వినియోగదారులపై నెలకు అదనంగా రూ.3.45 కోట్ల భారం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 88 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 16 లక్షల వరకు గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 60 వేల వరకు వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి. నెలకు సగటున ఐదు లక్షల సిలిండర్ల వరకు వినియోగంలో ఉంటున్నాయి. ఈ లెక్కన గృహ సిలిండర్లపై నెలకు రెండున్నర కోట్ల వరకు భారం ప్రజలపై పడనుంది. ఇక వాణిజ్య సిలిండర్లపై వ్యాపారులపై మరింత అదనంగా భారం ఉండనుంది. సగటున అర కోటి వరకు భారం వాణిజ్య సిలిండర్లు వాడే వారిపై పడనుంది. దీనిపై సిపిఎం ఆధ్వర్యంలో బుధువారం నాడు నిరసన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆయా కంపెనీలు సర్వీసు ఛార్జీల పేరుతో వసూలు చేసే అదనపు బాదుడు కూడా సామాన్యుడిపై పడుతోంది. తెస్తోంది.

గ్యాస్ భారం తగదు

అసలే వ్యాపారాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇదే సమయంలో గత ఏడాది వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.1100 వరకు పెరిగింది. ఇప్పుడు మళ్లీ ఒకేసారి రూ.350 పెంచితే మాకు జరిగే వ్యాపారాల్లో ఇదో భారం కానుంది. పాల ధర కూడా మూడు మాసాల్లో లీటరుపై ఏకంగా రూ.20 పెరిగింది. గతంలో రూ.50 లీటరున్న పాలు ఇప్పుడు రూ.70 అయ్యాయి. ఒకవైపు పాల ధర పెరగడం, తాజాగా గ్యాస్ ధర పెరిగితే తమకు మిగిలేది ఏమీ ఉండదు.

నిసార్, టీ స్టాల్ వ్యాపారి, అనంతపురం.

మోయలేని భారాలు

నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ భారాలను మోయలేని స్థితిలో ఉంటున్నాం. ఏదీ కొనాలన్న ధరలు అధికంగానున్నాయి. ఇటువంటి తరుణంలో తిరిగి గ్యాస్ ధరలు పెంచడం సరైంది కాదు. సామాన్యులకు వెసలుబాటు కల్పించే చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి. ఒకవైపు పెట్రోల్, మరో వైపు విద్యుత్ ఛార్జీలు , నిత్యావసర వస్తువుల ధరలు అన్నీ పెరుగుతూపోతే సామాన్యుడి జీవనం దుర్భరంగా మారుతోంది.

ఆరీఫా , గృహిణి అనంతపురం నగరం.

గ్యాస్ ధరలను తగ్గించాలి

ప్రజలపై భారాలు మోపేలా కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణం ఉప సంహకరించుకోవాలి. ఒకవైపు నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన జీవనం గడపుతున్నారు. గ్యాస్ ధరలను రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు పెంచడం దారుణం. 4 సంవత్సరాల క్రితం రూ.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రూ.1200కు పైగా పెరిగింది. గ్యాస్‌పై ప్రభుత్వం సబ్సిడీ వేయడం రెండు సంవత్సరాల నుంచి నిలిపేసింది. ఇలా ధరలు పెంచడం పూర్తిగా పేద, మధ్య తరగతిపై దాడి తప్ప మరొకటి కాదు. వాణిజ్య సిలెండర్ ఒక్కసారిగా రూ.350 పెంచడం వల్ల స్వయం ఉపాధి పొందుతున్నవారు.. చిరు వ్యాపారులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండులా భారాలు మోపడం గర్హనీయం. కార్పొరేట్లకు రాయితీలిచ్చి దేశాన్ని దోచిపెడుతున్న బిజెపి పాలకులు సామాన్యులపై భారాలు వేసి నడ్డి విరుస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గురించి పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి.

వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి.



ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-సోమందేపల్లి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా మండల కేంద్రంలో సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గారిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేషులు , సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు , చేనేత కార్మిక సంఘం మండల నాయకులు శీలా నారాయణస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తాం...

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నా సబ్ ట్రెజరి కార్యలయాల్లో జరిగే అవినీదిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేస్తే, వెంటనే విచారణ చేసి, చర్యలు తీసుకుంటామని సబ్ ట్రెజరి డిడి నాగమల్లిక పేర్కొన్నారు. బుధవారం హిందూపురం సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఆమె తనఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం సబ్ ట్రెజరి డీడీ మాట్లాడుతు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో అవినీతి జరుగుతున్నట్లు చాల ఆరోపణలు వస్తున్నాయన్నారు. అయితే లిఖిత పూర్వకంగా ఎవరూ ఫిర్యాదులు చేయడం లేదన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచి, ఆరోపణ చేసిన అధికారులపై విచారణ చేసి, వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఒ రాజేష్, సిబ్బంది రామాంజి, మల్లికార్జునరెడ్డి, స్థానిక ఎస్‌టిఓ ధనుంజయ తదితరులు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిడి

జగన్ హయాంలో రాష్ట్రాభివృద్ధి శూన్యం : శ్రీరామ్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వల్ల అభివృద్ధి హైదరాబాదుకు వెళ్లిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి పల్లెరఘు నాథరెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్లమెంట్ పరిశీలకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు వైకుంఠ మల్లికార్జునతో కలిసి పరిటాల శ్రీరామ్ టీడీపీ కార్యాలయంలో బుధవారం నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ నాలుగేళ్లగా నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రభుత్వం వల్ల కలుగుతున్న ఉపయోగాలను వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగులు, యువత ఉద్యోగాలు లేక పెద్ద ఎత్తున వలసలు వెళ్లారన్నారు. ఈ నాలుగేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అలాగే ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ కూడా కనిపించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు చిగిచెర్ల ఓబిరెడ్డి, కమతం కాటమయ్య, పణికుమార్, చింతలపల్లి మహేశ్ చౌదరి, కుణుతూరు వేణుగోపాల్రెడ్డి, బోయ రవిచంద్ర, చింతపులుసు పెద్దన్న, పురుషోత్తంగౌడ్, క్రిష్ణాపురం జమీర్ అహమ్మద్, పోతుకుం టల్లక్నన్న, అంబటిసనత్ గొట్లూరుశిన, మేకలరామాంజి,గోసల శ్రీరాములు,భీమనేని ప్రసాద్ నాయుడు ,నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, సాహెబ్బీ, బీబీ,పల్లపు రవీంద్ర, రాంపురంశీన, చిన్నూరువిజయ్ చౌదరి,బొట్టుకిష్ట కేశగాళ్లశీన తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్



ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎజిఎం సుబ్బారెడ్డి, సిఐ మధు

ఆటలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - కదిరి టౌన్

విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడితేనే శరీర దృఢత్వంతో పాటు తెలివితేటలు పెరుగుతాయని ఎజిఎం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కదిరి పట్టణంలోని చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైతన్య పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి, పట్టణ సిఐ మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని శారీరక దృఢత్వం పొందుతారన్నారు. క్రీడల్లో ముందంజలో ఉన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత , అనంతపురం బ్రాంచ్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఏవో నాగరాజు, ప్రైమరీ జోనల్ ఇంచార్జ్ లలిత, డాన్ చిరంజీవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల ఎదుగుదలను ఓర్వలేరా..?

ప్రజాశక్తి -పెనుకొండ

వాల్మీకుల ఎదుగుదలను చూసి ఓర్వలేని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ నానా రాద్ధాంతం చేస్తోందనివాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు, వైసిపి నేత అమ్మవారి పల్లి పొగాకు రామచంద్ర విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి సామాజికవర్గానికి చెందిన సానిపల్లి మంగమ్మ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికవడంతో బుధవారం పట్టణంలో సన్మాన సభను నిర్వహించామన్నారు. ఈసందర్భంగావాల్మీకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే దానిని చూసి ఓర్వలేని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఎన్నికల కోడ్ గురించి మాట్లాడుతూ ఫెక్సీల ఫొటలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్‌కు పంపి ఫిర్యాదు చేసిందన్నారుజ 25సంవత్సరాల తరువాత తమ సామాజికవర్గానికి పదవి దక్కడంతో ఆనందంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే దానిని చూసి ఓర్వలేని సవితమ్మ రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. ఈమె పద్ధతి ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో వాల్మీకుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని హెచ్చరించారు.

రోడ్డుపాలైన 'జగనన్న చిక్కీ'

ప్రజాశక్తి రొద్దం


రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న జగనన్న చిక్కి రొద్దం మండలంలో రోడ్డుపాలైంది. బుధవారం మండలంలోని చెరుకూరు చెరువు కట్ట కింద రోడ్డుపై జగనన్న చిక్కిని పడేశారు.



రోడ్డుమీద పడేసిన జగనన్న చిక్కి

ఇక 'అనంత' రెండు మండలాలు

ఎట్టకేలకు రెవెన్యూ మండలాల విభజన



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

చాలా కాలంగా ఉంటూ వస్తున్న అనంతపురం రెవెన్యూ మండలం పునర్విభజన నోటిఫికేషన్ వెలువడింది. అనంతపురం జిల్లా కేంద్రంగా ఉన్న అనంతపురం రెవెన్యూ మండలంలో అత్యధిక జనాభా ఉండటంతోపాటు అనంతపురం నగర పాలక సంస్థ, రెవెన్యూ గ్రామాలు కలిపి మొత్తం మూడు లక్షలకుపైగా జనాభా ఉంది. దీంతో రెవెన్యూపరమైన సమస్యలతో వెళ్లే ప్రజలకు సేవలందటంలో అనేక సమస్యల పరిష్కారానికి జాప్యం జరుగుతూ వచ్చేది. దీంతో రెండు రెవెన్యూ మండలాలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలోనూ, ఇతర ప్రజా సంఘాలు సైతం డిమాండ్ చేయడమే కాకుండా పోరాటాలు చేశారు. వీటన్నింటి ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు రెవెన్యూ మండలాల పునర్విభజనకు సిద్ధమై నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇక నుంచి అనంతపురం అర్బన్, రూరల్ మండలాలుగా విభజన జరగనుంది.

గ్రామాల విభజన ఈ విధంగా ఉన్నాయి

అనంతపురం మండలం పరిధిలో అనంతపురం నగరంతోపాటు మొత్తం 24 రెవెన్యూ గ్రామాలుగా అనంతపురం రెవెన్యూ మండలం ఉండేది. సుమారు మూడు లక్షలకుపైగా జనాభా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అందరి వెసలుబాటు లభించే విధంగా ఈ కింది విధంగా విభజన చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.

అనంతపురం అర్బన్ : అనంతపురం అర్బన్ మండలం పరిధిలో అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని 28 రెవెన్యూ వార్డులు 74 సచివాలయాలు ఉంటాయి. ఎ.నారాయణపురం, అనంతపురం రూరల్, కక్కలపల్లి, రుద్రంపేట, పాపంపేట పంచాయతీలు అనంతపురం అర్బన్ పరిధిలో ఉంచారు.

అనంతపురం రూరల్ : అనంతపురం రూరల్ పరిధిలో మొత్తం 19 రెవెన్యూ గ్రామాలున్నాయి. కొడిమి, తాటిచెర్ల, సోములదొడ్డి, రాచానపల్లి, సజ్జలకాలువ, కురుగుంట, గొల్లపల్లి, కామారుపల్లి, ఆలమూరు, కాటిగానికాలువ, కక్కలపల్లి, పాపంపేట (కొంతభాగం), ఉప్పరపల్లి, ఇటుకలపల్లి, జంగాలపల్లి, కందుకూరు, చియ్యేడు, మన్నీలా, కక్కలపల్లిలో మరికొంత భాగం కలిపి అనంతపురం రూరల్ మండలంగా ఉండనుంది.

అభ్యంతరాలకు 30 రోజుల గడువు

రాష్ట్ర ప్రభుత్వం మండలాల పునర్విభజన చేస్తూ నోటిఫికేషన్ బుధవారం విడుదల చేసింది. ఇందులో ఏదైనా ఇబ్బందులు, సూచనలు చేయాల్సి ఉంటే 30రోజుల్లో చేయడానికి అవకాశం కల్పిస్తారు. ఆ తరువాత ఫైనల్ నోటిఫికేషన్ వెలువడుతుంది. మొత్తంగా చాలాకాలంగా అనంతపురం ప్రజలు కోరుతున్న విధంగా రెవెన్యూ మండలాల పుర్విభజన ప్రక్రియను మార్గం సుగమం అయినట్టయింది.



విద్యార్థికి బహుమతి అందజేత

ప్రజాకవి వేమన

ప్రజాశక్తి - కదిరి టౌన్

రూరల్ మండలం పట్నంలోనిఓపెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో వేమన పద్యాలు పోటీ పోటీలను బుధవారం నిర్వహించారు. వేమన పద్యాలు బాగా పాడిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పట్నం ప్రముఖ వ్యవసాయవేత్త సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ వేమన ప్రజాకవి అని అన్నారు. ఆయన సమాజంలోని అనేక సామాజిక రుగ్మతలను తన కవిత్వం ద్వారా ఖండించారన్నారు. దాదాపు 80 ఏళ్ల జీవించిన తర్వాత 1750 ప్రాంతాలలో గాండ్లపెంట మండలంలోని కటారుపల్లెలో జీవ సమాధి పొందాడని చరిత్రకారులు భావిస్తున్నారన్నారు. వేమన పద్యం ప్రజలను జాగృతం చేస్తుందన్నారు. సిపి బ్రౌన్ వేమన పద్యాల పై పరిశోధన చేసి అనేక పద్యాలను వెలుగులోకి తెచ్చారు. సాంబమూర్తి మాట్లాడుతూ పట్నం గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలో ఉన్న విద్యార్థులు తెలుగు భాష పైన, వేమన పద్యాల పైన ఇష్టాన్ని కనపరచడం మంచి పరిణామమని అన్నారు. తెలుగును ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ షీనా, ఉపాధ్యాయులు కుమారి,శిరీష్, లిఖిత పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించండి : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

జిల్లాలో కార్మికుల కోసం ఉండే ఒకే ఒక అసుపత్రి ఇఎస్ఐ అసుపత్రి అని, ఈ అసుపత్రిలో మందులే కాదు..సిబ్బంది సైతం లేకా కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని, వెంటనే పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి అవసరమైన మందులను సరఫరా చేసి, అన్ని సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఇఎస్ఐ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేసి ఈఎస్ఐ హాస్పిటల్ బ్రాంచ్ మేనేజర్ జగదీశ్వర్ రెడ్డికి వినతిని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ హిందూపురం ప్రాంతంలో ఉందన్నారు. ఇక్కడ దాదాపు 50వేల మందికి పైగా కార్మికులు వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి వైద్య సేవలు అందించడం లేదన్నారు. దీనికి ప్రధాన కారణం బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడమేనని ఆరోపించారు.



వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

పశువులకు అత్యవసర వైద్యసేవలు

బత్తలపల్లి : పశువులు జబ్బు పడినచో అత్యవసర సమయములో 1962 నెంబర్‌కు ఫోన్ చేసే ఇంటి వద్దకే వచ్చి పశు వైద్యం అందిస్తామనిధర్మవరం డివిజన్ పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోడేకండ్ల గ్రామంలో గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గాలికుంటు వలన కలిగే నష్టాలను రైతులకు వివరించారు. గురువారం ఈదుల ముష్టూరు గ్రామంలో టీకాలు వేయనున్నట్లు పశు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి గురునాథ్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో పుట్టపర్తి నాయకులు

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ బుధవారం నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సామకోటి ఆది మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి పూర్వ వైభవం రావటం ఖాయమన్నారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, సూర్య వర్ధన్, సుధాకర్, వెంకట్రాముడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

లేపాక్షి : లేపాక్షి మండల పరిధిలోని పులమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పెనుగొండ డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి లెసన్‌ప్లాన్, డైరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథానికి విరాళం

గోరంట్ల : గోరంట్ల పట్టణంలో ఏర్పాటు చేస్తున్న వైకుంఠ వాహనానికి మండలంలోని బూడిద గడ్డపల్లికి చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రి రెడ్డి, ఆయన తల్లి ఓబులమ్మ విరాళం అందజేశారు. ఈ మేరకు వారు రూ. 1,51,116ల విలువైన చెక్కును గోరంట్ల సెక్రెటరీ సతీష్ కుమార్‌కు బుధవారం అందజేశారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

సోమందేపల్లి : మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో బుధవారం మండల పశువైద్యాధికారి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంట వ్యాధి నివారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు తమ పశువులకు ముందస్తు టీకా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పశువైద్య సహాయకురాలు భారతి, పలువు రైతులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కొత్తచెరువు : కొత్తచెరువులోని నారాయణ పాఠశాలలో బుధవారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే విద్యార్థులతో నమోనాలను ప్రాజెక్టులను తయారు చేయించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఎటిఎం రమేష్ బాబు, రీజినల్ కోఆర్డినేటర్ గురు ప్రసాద్, హెచ్ఎం ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవకు మించిన తృప్తి లేదు : సిడిపిఒ

ఓబుల దేవర చెరువు : సేవకు మించిన తృప్తి మరొకటి లేదని ఐసిడిఎస్ సిడిపిఒ వరలక్ష్మి పేర్కొన్నారు బుధవారం మండలంలోని చౌడేపల్లి అంగన్వాడి కార్యకర్త నారాయణమ్మ పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఒ మాట్లాడుతూ సేవకు మించిన తృప్తి మరొకటి ఉండదన్నారు. ఈ సందర్భంగా సిడిపిఒను సూపర్వైజర్లు జయమ్మ, లక్ష్మీదేవి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి లక్ష్మినారాయణ యూనియన్ నాయకురాలు రంగమ్మ, ఆశీర్వాదమ్మ, మణిమాల, భారతి , విజయ, వరలక్ష్మి, షమీం, స్వర్ణ, వెంకట్ నర్సమ్మ, సుజాత,సునంద, తో పాటు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

18న ప్రత్యేక లోక్‌అదాలత్

హిందూపురం : ఈనెల 18న స్థానిక కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు అదనపు జిల్లా జడ్జి శైలజ పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతు 18వ తేదిన ఉదయం 11 గంటల నుంచి ప్రత్యేక లోక్ అదాలత్ ఉంటుందన్నారు. దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



వివరాలు వెల్లడిస్తున్న జడ్జి శైలజ

ఎమ్మెల్యేకు తొత్తులుగా అధికారులు : బికె

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని ప్రధాన అధికారులు ఎమ్మెల్యే శంకరనారాయణకు తొత్తులుగా మారారని టిడిపి జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారథి ఆరోపించారు. మండలంలోని బిదానపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల మాటలు విని అధికారులు చట్టాన్ని మరచి వ్యవహరిస్తున్నారన్నారు. మండలంలోని కంబాలపల్లి సర్పంచి మంజు తండ్రి రామాంజినేయులు ప్రభుత్వం 3సెంట్లు స్థలాన్ని ఇచ్చిందన్నారు. దీంతో అప్పటి నుంచి ఆయన గుడిసె వేసుకొని జీవనం చేస్తున్నాడన్నారు. ఇప్పుడు అది కూలిపోవడంతో అయన మల్బరీ షెడ్డు షెడ్డు కోసం నిర్మాణం చేపడితే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అడ్డుకోవటానికి కుట్ర పన్నాడని విమర్శించారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణ ప్రోద్బలంతోనే ఇది జరుగుతోందని ఆరోపించారు. అధికారులు ఎమ్మెల్యేకు తొత్తులుగా మారి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వర్గ కక్షలు పెట్టడం మంచి పద్ధతి కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బికె పార్థసారథి



హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సచివాలయ ఉద్యోగులకు డ్రస్‌కోడ్ తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి - సోమందేపల్లి

సచివాలయ ఉద్యోగులు యూనిఫామ్ ఖచ్చితంగా ధరించాలని కలెక్టర్ పి.బసంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని గుడిపల్లి గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రం భవనం పూర్తి కాగా ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. సచివాలయ పరిధిలో చేపట్టాల్సిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుకు సంబంధించి సర్వే ని వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయంలో రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, సర్పంచి గిరిజమ్మ నాగరాజు రావ్, పంచాయతీ సెక్రెటరీ నాగార్జున రెడ్డి, సచివాలయ ఉద్యోగులు బాలకృష్ణ, శ్రీదేవి, భారతి, నాగజ్యోతి, అశ్వర్థ, గీతమ్మ ,శివ , వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

లేపాక్షి : మండలం పరిధిలోని చోళసముద్రం గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన కేశవప్ప(58) పొలం వద్ద నుండి వస్తుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కేశవప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య గంగమ్మ, ఒక కుమారుడు ఉన్నారు. కూతురుకు వివాహం అయింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

బుక్కపట్నం : మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు అయిందని ఎస్ఐ నరసింహుడు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన చింతకాయల రాము రెండు రోజులు క్రితం సాయంత్రం పూట బజారుకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువులు, స్నేహితులు చుట్టుపక్క గ్రామాలలో వెతికినప్పటికీ ఆచూకీ తెలియరాలేదు. దీంత రాము భార్య పార్వతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాముకు మానసిక స్థితి సరిగా లేదు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో పడిన వ్యక్తి మృతదేహం లభ్యం

పెనుకొండ : పట్టణంలోని భోగసముద్రం చెరువులో ప్రమాదవశాత్తు కాలుజారి పడిన కుమ్మరదొడ్డి కి చెందిన ఎస్. భక్తర్ వలి(42) మృతదేహం చెరువులో బుధవారం తేలాడింది. భక్తర్ వలి ఈ నెల 27న సాయంత్రం 5గంటల సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి భోగసముద్రం చెరువులోకి పడ్డాడు. బుధవారం ఉదయం చెరువు నుండి మృతదేహం బయటకు తేలింది. భార్య అయేషా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఆటో డ్రైవర్ కాగా ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు.

విద్యార్థిని ప్రీతి నాయక్‌కు నివాళి

ఓబులదేవరచెరువు : ర్యాగింగ్ భూతానికి ఆత్మహత్య చేసుకున్న మెడిసిన్ విద్యార్థి ప్రీతి నాయక్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ప్రీతి నాయక్ చిత్రపటానికి బుధవారం కులవృత్తులతో ఘన నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ కు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె ఆత్మహత్య కారుకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిజాం, పీట్ల సుధాకర్ సునీల్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై కేసులు ఎత్తేయాలి

హిందూపురం : కదిరి సిఐ తమ్మిశెట్టి మధును వెంటనే సస్పెండ్ చేసి, పాత్రికేయులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జర్నలిస్టులు బుధవారం నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రెస్‌క్లబ్ నుంచి తహశీల్దార్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించి, డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంజి, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్, దాసప్ప, గోపాల్, జబివుల్లా, సాయి, ప్రదీప్, అల్లిపీరా, గంగప్ప, సింహ తదితరులు పాల్గొన్నారు.

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోవాలని, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఐసిడిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందశాతం స్థిరమైన అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అంగనవాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు భోజనం చేసిన తరువాత హాజరు నమోదు కచ్చితంగా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ లక్ష్మికుమారి, నోడల్‌అధికారి గాయత్రి, సూపర్‌వైజర్లు, సిపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వైఖరి దారుణం : అత్తార్

ప్రజాశక్తి కదిరి అర్బన్

ప్రజలకు రక్షణగా ఉండి, శాంతి భద్రతలను కాపాడవలసిన పోలీసులు ప్రజలకు హాని కలిగించే విధంగా విధులు నిర్వహించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా విమర్శించారు. బుధవారం టిడిపి స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల విధానాన్ని తప్పు పట్టారు. విలేకరులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. విలేకరులపై పెట్టిన కేసులను వెంటనే రద్దుచేసి పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర, షామీర్, ఆనంద్, హరి, బయప్ప, బాలాజీ, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న డబ్బు అందజేత

బత్తలపల్లి : కొండకమర్లకు చెందిన శివమ్మ మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో గల బంధువుల ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చింది. బుధవారం తిరుగు ప్రయాణంలో తన సోదరితో కలిసి ఆటోలో బత్తలపల్లికి వచ్చింది. ఆ సమయంలో తన వద్ద నున్న పర్సును పోగొట్టుకుంది. అందులో రూ. 8వేలు ఉండడంతో ఆందోళన చెందింది. వెంటనే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఆంజనేయులు, మన్సూరు ఇలాహ్, సుదర్శన్ నాయుడు వెంటనే ఆటో దిగిన ప్రదేశంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని విచారించారు. బత్తలపల్లికి చెందిన ఎరుకల గంగమ్మకు పర్సు దొరికినట్లు నిర్ధారించుకున్నారు. వెంటనే వారు గంగమ్మ ఇంటి వద్దకు వెళ్లి ప్రశ్నించారు. దీంతో ఆమె పర్సును నగదును అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షపాతి సిఎం

ప్రజాశక్తి -పెనుకొండ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షపాతి అని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వన్సిక ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మానసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 చోట్ల బిసి , ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి అవకాశం కల్పించిందనానరు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పెనుకొండ నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

యువగళంపాదయాత్ర విజయవంతానికి కృషి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయడంతోపాటు బలిజల అభ్యున్నతికి వినతి పత్రాన్ని అందజేద్దామని టీడీపీ నాయకులు ఫణికుమార్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం బలిజల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 5శాతం రిజర్వేషన్ కొనసాగించాలని, బలిజ యువతకు విదేశీ విద్య ప్రమాణీలను పెంచాలని కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సోదరులు చింతపులుసు పెదన్న, రుద్రారవి, వెంకటేష్, కొత్తపేటఆది, సీబీఎన్ రామకృష్ణ, తోటవాసుదేవ, తొగట నారాయణస్వామి, చికెన్ రాము, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి బత్తలపల్లి

మహిళలు అన్ని రంగాలలో సమాన అవకాశాలు అందుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గంగిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమంపైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు గంగిరెడ్డి, నిఖిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనపైన, లింగవివక్షత నిర్మూలన చట్టం పోక్సో చట్టంపైన సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సిహెచ్ఒ రాజశేఖర్, ఆరోగ్యశాఖ సూపర్ వైజర్లు చంద్రశేఖర్ రెడ్డి, గౌరమ్మ, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : పల్లె

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు వారిని చితకబాదిన సిఐ తమ్మిశెట్టి మధును విధుల నుంచి తప్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టిడిపి స్థానిక కార్యాలయంలో పల్లె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి, టిడిపి మధ్య జరిగిన ఘర్షణలకు పాత్రికేయులకు ఏమాత్రం సంబంధం లేనప్పటికీ వార్త కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై దానికి పాల్పడి నానా బూతులు తిట్టడం దారుణమన్నారు. ఆ సిఐ ఒక వీధి రౌడీలా ప్రవర్తించాడని ప్రజాస్వామ్యం మంట కలిపాడని విమర్శించారు. పాత్రికేయులకు న్యాయం జరిగే వరకూ టిడిపి వారికి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆ సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

గోరంట్ల : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో షాదీ మహల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రధాన పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టో మాత్రం రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీని మరచిపోతారని విమర్శించారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం పది రోజులు పాటు తమ వృత్తి పనులను నిలిపివేసి తమ నిరసనను తెలియజేస్తామన్నారు. అనంతరం పట్టణంలో గాంధీ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మండల అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

4వ సెమిస్టర్ ఫలితాల్లో 'శ్రీసాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎస్కే యూనివర్సిటీ ప్రకటించిన 4వ సెమిస్టర్ ఫలితాల్లో ధర్మవరం పట్టణంలోని శ్రీసాయి డిగ్రీకళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఫణికుమార్ తెలిపారు. కళాశాలకు చెందిన బీఎస్సీలో ఉమేరాఖన్నం–97శాతం, జయలక్ష్మీ 97శాతం, గీతాంజలి, చందన 92శాతం, షబ్బీర్ అహమ్మద్, ఇందు, శిరీష, షఫియాకౌసలులు 90శాతం, హేమలత 88శాతం, పూజ, ప్రభావతి, 87శాతం,గాయత్రి 96శాతం పూర్ణిమ, జగదీశ్వరి 85శాతం, అర్షియాభాను 83 శాతం, నస్రీన్, లక్ష్మీ 82శాతం, జయశంకర్, బార్గవి, అపర్ణలు 81శాతం, బికాం, బీబీఏలో సాదియా 83 శాతం, వరలక్ష్మీషరీస్ తాజ్, వేదవ్యాస్, యశ్వినిలు 80వాతం, ఎస్ఎంసాద్ 79శాతం, అలియా 78శదతం, విజయ, లోకేశ్రాజుఉ 76శాతం, నస్రత్, శ్రావణి, లావణ్య, యాష్మిన్లు 75శాతం ఫలితాలు సాదించారన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు కరస్పాండెంట్ చాందాబాషా, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

మహారాజశ్రీ కదిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.392/2018

Between:

పి.బాబాఫకృద్దీన్ ...వాది

మరియు

పి.బాబాఫకృద్దీన్ ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

To,

సి.బాబాఫకృద్దీన్ S/o పి.సి.మహమ్మద్ బాషా, వయస్సు:44 సం॥, ఎస్.జి. టీచర్, గాజుకుంట్లపల్లె, H/o ఇనగలూరు, ఓ.డి.సి. మండలం, సెల్:7093302596, శ్రీసత్యసాయి జిల్లా.

పై దావా మీ హాజరు నిమిత్తం 23-03-2023వ తేదిన కలదు. సదరు వాయిదా రోజు ఉ॥10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు వాయిదా రోజు హాజరుకాని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:23-03-2023

స్థలం:కదిరి.

పఠాన్ జాఫర్‌ఖాన్

వాదిపరం న్యాయవాది, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

మహారాజశ్రీ కదిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.264/2022

Between:

సోంపల్లి గంగాధర్ ...వాది

మరియు

దేశాయి కాళిదాసురెడ్డి ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

To,

దేశాయి కాళిదాసురెడ్డి S/o డి.శివకేశరెడ్డి, వయస్సు:65 సం॥, వ్యాపారం, # ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నల్లమాడ (V&M), శ్రీసత్యసాయి జిల్లా, సెల్:9849648864.

పై దావా మీ హాజరు నిమిత్తం 14-03-2023వ తేదిన కలదు. సదరు వాయిదా రోజున ఉ॥10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు వాయిదా రోజున హాజరుకాని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:14-03-2023

స్థలం:కదిరి

పఠాన్ జాఫర్‌ఖాన్

వాదిపరం న్యాయవాది, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

నేటి నుంచి ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు



కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన కదిరి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 15 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ జరగనుంది. ఉత్సవాల సందర్భంగా ఖాద్రీశుడు రోజుకో వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 2వ తేదీ అంకురార్పణ, 3న కళ్యాణోత్సవం, 4న హంస వాహనం, 5న సింహావాహనం, 6న హనుమంత వాహనం, 7న బ్రహ్మ గరుడసేవ, 8న శేషవాహనం, 9న సూర్యచంద్ర ప్రభ, 10న మోహిని ఉత్సవం, 11న ప్రజాగరుడసేవ 12న గజవాహనం, 13న ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోరథోత్సవం(తేరు), 14న అలకోత్సవం, 15న తీర్థవాది, 16న పుష్పయాగోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఖాద్రీ నుంచి కదిరిగా...


శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన నరసింహస్వామి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి కదిరి ప్రాంతంలో పాదం మోపినందున ఖాద్రీ అన్న పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతుంటారు. కాలక్రమంలో ఖాద్రీ కాస్త కదిరిగా మారిందని పెద్దలు చెబుతుంటారు. కదిరి ఆలయం భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రత్యేక శిల్పకళావైభవంతో నిర్మించారు. ఖాద్రీ బ్రహ్మోత్సవాల్లో దవనం, మిరియాలు ప్రత్యేకతగా చెబుతారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే వారు స్వామిపై దవనం మిరియాలు చల్లుతారు.

పలు రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు

ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ, అధికారులు

ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ఐదు కిలోమీటర్ల దూరంలో పాలబావి ఉంది. దేవస్థానానికి పడమరభాగాన బృగుతీర్థం కోనేరు ఉంది. వీటిని కూడా బ్రహ్మోత్సవాలకు వచ్చే వారు సందర్శిస్తుంటారు. కదిరి ఆలయంలో శుభ ముహూర్తాల్లో నిత్యం వివాహాలు జరుగుతుంటాయి. అయితే బ్రహ్మోత్సవాల సమయంలో ముహూర్తాలు ఉన్నా అక్కడ వివాహాలు జరపకుండా ఉండడం ఆనవాయితీగా వస్తోంది.

అందరి సహకారం అవసరం



గురువారం నుంచి జరుగునున్న ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేందుకు అందరి సహకారం అవసరం అని పాలకమండలి ఛైర్మన్ గోపాలకష్ణ తెలిపారు. ఉత్సవాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశాం. మౌలిక వసతులతో పాటు, పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు.

గోపాలకష్ణ,
ఆలయ పాలకమండలి ఛైర్మన్

అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నాం..



ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించామని ఈవో పట్టెం గురుప్రసాద్ తెలిపారు. ఇప్పటికే స్వాగత తోరణాలు, ఇతర పనులను పూర్తి చేశామన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలంకరణ చేశామన్నారు. 3వ తేదీ జరగనున్న స్వామివారి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

పట్టెం గురుప్రసాద్,
ఆలయ ఈవో

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

గాండ్లపెంట : మండల పరిధిలోని గాజులవారిపల్లి పెద్దతండాకు చెందిన ఉపాధ్యాయుడు బి గోపాల్ నాయక్ (49) అనారోగ్యంతో మృతిచెందాడు. ఆగలి మండలంలోని అల్లికేరి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందాడు.

మహారాజశ్రీ గౌ॥ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి:కదిరి

O.S.No.687/2021

Between:

మట్టమడుగు వెంకటప్ప S/o వెంకటప్ప R/at ఆకుతోటపల్లి గ్రామం, ఓ.డి.సి. మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ...Plaintiff

మరియు

ఎర్రమశెట్టి సుధాకర్ S/o వెంకటరామన్న R/at నారప్పగారిపల్లి, H/O వెంకటాపురం, నల్లగుట్టపల్లి పోస్ట్, ఓ.డి.సి. మండలం, శ్రీసత్యసాయి జిల్లా. ...Defendant

పై దావాలోని ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలోని వాది, తనకి రావలసిన ప్రామిసరీ బాకీ వసూలు నిమిత్తము ప్రతివాది అయినా మీ పైన పై కోర్టులో దావా వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టువారు 15-03-2023వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు 15-03-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:15-03-2023.

జి.గురులింగస్వామి, బి.ఏ., బి.ఎల్.,
వాదితరపు వకీలు, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.

మహారాజశ్రీ కదిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.502/2019

Between:

పి.జిలాన్ బాషా S/o లేట్ మహబూబ్ ఖాన్, డోర్‌నెం.10/141-1, మున్వర్ వీధి, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా. ...వాది

మరియు

జి.వెంకట క్రిష్ణయ్య S/o లేట్ సత్యనారాయణ ...ప్రతివాది

ప్రతివాదికి దావా నోటీసు

To,

జి.వెంకట క్రిష్ణయ్య S/o Late జి.సత్యనారాయణ, డోర్‌నెం.7/58, జౌకుపాళ్యం వీధి, కదిరి శ్రీసత్యసాయి జిల్లా.

అయిన మీ పైన వాది అయిన పి.జిలాన్‌బాషా, పై వారి కోర్టు నందు దావా వేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 7-03-2023 వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై వారి కోర్టు నందు ఉదయం 10.30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరుకాని యెడల మీ పరోక్షములో తీర్మానం జేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:07-03-2023.

పి.ప్రసాద్‌రెడ్డి, బి.ఏ., బి.ఎల్.
వాదిపరం వకీలు, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా.